
మార్కాపురంలో పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు


మార్కాపురం : కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి దంపతులు


కంభం : లింగోజిపల్లిలో సీతారాముల కల్యాణంలో మాజీ ఎమ్మెల్యే అన్నా


కొమరోలులో సీతారామ కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కమనీయం సీతారాముల కల్యాణం

శ్రీరామనవమి పర్వదినాన్ని మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లో ఊరూవాడా ఘనంగా నిర్వహించారు. రామాలయాల్లో స్వామివారి కల్యాణాన్ని భక్తుల జయజయ ధ్వానాలు, మేళతాళాల నడుమ కమనీయంగా నిర్వహించారు. ఆలయాలకు మామిడాకుల తోరణాలు, రంగు రంగుల విద్యుత్ బల్బులతో సుందరంగా అలంకరించారు. కల్యాణంలో ఉభయదాతలు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

● వాడవాడలా మారుమోగిన శ్రీరామ నామం



గొట్లగట్టులో సీతారాముల కల్యాణం, తిలకిస్తున్న భక్తులు


అర్ధవీడు : రాములవారి దేవాలయం వద్ద సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని పలు ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, గిద్దలూరు వైఎస్సార్ సీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి దంపతులు పాల్గొన్నారు. స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణతోపాటు పలువురు పట్టణ ప్రముఖులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. పట్టాభిరామ స్వామి, అయోధ్య రామాలయం, కొత్త మార్కెట్‌లోని రాములవారి ఆలయం, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ఉన్న సీతారామచంద్రస్వామి ఆలయాల్లో స్వామివారి కల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

మార్కాపురం పట్టణ శివార్లలోని బాపూజీ కాలనీ రామాలయంలో ఆదివారంరాత్రి సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో కాలనీవాసులు కల్యాణోత్సవంలో ఉభయదాతలుగా పాల్గొన్నారు. అర్చకులు పవన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఎస్ఎస్ హార్టికల్చర్, అగ్రికల్చర్, లా కళాశాల ఫౌండర్ నాదెళ్ల సుబ్రమణ్యం, చైర్మన్ నాదెళ్ల చంద్రమౌళి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గోపాలుని హరిహరరావు, ఊటుకూరి రామకృష్ణ, సామిక శ్రీనివాస్ తదితరులు పాల్గొని పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

సాయిబాబా మందిరంలో వసంత నవరాత్రుల్లో భాగంగా శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక చంద్రమౌళీశ్వర దేవాలయంలో వసంత నవరాత్రులను ఉగాది పర్వదినం రోజున ప్రారంభించి శ్రీ రామ నవమి రోజున ముగించారు. అర్చకులు రవిశంకరశర్మ, వేదాల రామకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం, రుద్రాభిషేకాలు చేశారు. కార్యక్రమంలో మందిరం అధ్యక్ష కార్యదర్శులు పేరం సత్యనారాయణ, జి.హరిహరరావు, కోశాధికారి నాగరాజు, సహాయ కార్యదర్శి చల్లా పవన్‌కుమార్, షేక్ కరీమ్‌బాషా, జి.కృష్ణమోహన్, ఎన్జీఓ సంఘ అధ్యక్షుడు బీవీఎన్ శాస్త్రి, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు సోమయాజుల శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. సుమారు 300 మందికి అన్నదానం చేశారు.

■ **పొదిలి రూరల్:** పొదిలి మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ఆదివారం భక్తులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. రామాలయాలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. మధ్యాహ్నం వేళ వేదమంత్రాల నడుమ అర్చకులు కల్యాణ క్రతువును కమనీయంగా నిర్వహించారు.

■ **కొనకనమిట్ల:** మండలంలోని అన్ని గ్రామాల్లో సీతారాముల కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన పూల పందిళ్లలో వేదపండితుల మంత్రోచ్ఛారణ, మంగళవాయిద్యాల నడుమ సీతారాముల కల్యాణ ఘట్టాన్ని రంగరంగ వైభవంగా నిర్వహించారు. గొట్లగట్టు రామాలయంలో వేదపండితుడు వినుపాములు రామకృష్ణశర్మ శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. స్వామివారికి గ్రామ పెద్దలు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణం అనంతరం రైతులు పానకం బండ్లు కట్టి ఊరేగింపు నిర్వహించారు. వడపప్పు, పానకాన్ని భక్తులకు పంచిపెట్టారు.

■ **తర్లుపాడు:** మండల కేంద్రం తర్లుపాడుతో పాటు అన్నీ గ్రామ పంచాయితీలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున రామాలయాలకు తరలివచ్చారు. ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో పానకం, వడపప్పు పంచిపెట్టారు.

కల్యాణం కనమనీయం

బేస్తవారిపేట: మండలంలోని పలు గ్రామాల్లో శాస్త్రోకంగా సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై స్వామివారిని ఊరేగించారు. రాత్రికి ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ప్రసన్న వీరాంజనేయస్వామి ఆలయంలో ఆకుపూజలు, అభిషేకాలు, పంచామృత అభిషేకాలు చేశారు. సోమవారిపేట, పాపాయిపల్లెలో చిన్నారులు, పెద్దలు వసంతోత్సవంలో పాల్గొని సందడి చేశారు. ఆలయాల్లో భక్తులకు వడపప్పు, పానకం పంపిణీ చేశారు.

■ **గిద్దలూరు రూరల్:** పట్టణంలోని పాత బద్వేల్ రోడ్డులో సీతారామాలయం, పోలీసుస్టేషన్ రోడ్డులో గల పట్టాభిరామస్వామి ఆలయం, వైఎస్సార్ సెంటర్‌లో గల పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం, రేడియోబావి సమీపంలోని అభయాంజనేయస్వామి ఆలయం, కొత్తపల్లె రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలం, కొండపేట గ్రామ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం, కె.ఎస్.పల్లె, ముండ్లపాడు, పొదలకుంటపల్లె గ్రామాలలోని ఆంజనేయస్వామి ఆలయాలల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్, దేవాలయ కమిటీల ఆధ్వర్యంలో శ్రీరామ శోభాయాత్రలు అట్టహాసంగా సాగాయి. కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గం దేవాలయాల కమిటి అధ్యక్షుడు చేరెడ్డి ఎర్రారెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ్‌శంకర్, వీహెచ్‌పీ నాయకులు బాలకృష్ణారెడ్డి, కృష్ణారావు, పాలేరు బ్రహ్మనందరెడ్డి, బి.రామిరెడ్డి, అమ్మవారి శాల మాజీ అధ్యక్షుడు గర్రె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

■ **కొమరోలు:** మండలంలోని రాములవారి ఆలయాల వద్ద చలువ పందిళ్లు ఏర్పాటు చేసి సీతారాముల కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. కొమరోలులోని రాముల వారి దేవాలయంలో వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో రాములవారి కల్యాణం కమనీయంగా సాగింది. భక్తులు అధిక సంఖ్యల పాల్గొని కల్యాణాన్ని తిలకించారు.

■ **కంభం:** పట్టణంలోని పురాతన రామాలయంలో ఆలయ ధర్మకర్త జొన్నకూటి రామిరెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు సతీసమేతంగా పాల్గొని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. చౌక్‌సెంటర్, శీలంవీధి, కల్కిభగవాన్ వీధిలో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా సాగింది. ఈ సందర్భంగా భక్తులకు అన్న సంతర్పణ చేశారు. మండలంలోని లింగోజిపల్లిలో ఉపదేశ రామస్వామి 61వ వార్షిక కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు పాల్గొని పూజలు చేశారు. అన్నా రాంబాబుకు గ్రామస్తులు,, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.

■ **రాచర్ల:** మండలంలోని అనుమలవీడు, రాచర్ల, గ్రామాల్లో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనుమలవీడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పిడతల రామ్‌భూపాల్‌రెడ్డి కుమారుడు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

■ **అర్ధవీడు:** మండలంలోని అంకభూపాలెం, పాపినేనిపల్లె, బొల్లుపల్లి, అచ్చంపేట, అర్ధవీడు, దొనకొండ, అయ్యవారిపల్లి, పెద్దకందుకూరు, మొహిద్దీన్‌పురం, బోగోలు, కాకర్ల తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.


తర్లుపాడులోని పట్టాభిరామస్వామి కల్యాణం


సీతారాముల కల్యాణంలో కూర్చున పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి దంపతులు


కంభం పట్టాభిరామస్వామి ఆలయంలో కల్యాణానికి హాజరైన భక్తులు


మార్కాపురంలో బాపూజీ కాలనీలో సీతారామస్వామి కల్యాణం


కుంచేపల్లిలో కళ్యాణంలో పాల్గొనేందుకు వెళ్తున్న భక్తులు


గిద్దలూరులో శ్రీరామ శోభాయాత్ర

క్లుప్తంగా

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం


మార్కాపురంలో బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఇన్‌చార్జి పీవీ కృష్ణారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ శ్రీనివాస్ పార్టీ జెండా ఎగురవేసి, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, నాయకులు దేవిశెట్టి చంద్రశేఖర్, ప్రవీణ్, రాజా శ్రీకాంత్, డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: స్థానిక రాచర్ల రోడ్డులోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం పార్టీ జెండాను పట్టణ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ్‌శంకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు డాక్టర్ జేవీ నారాయణ, రామాంజనేయులు, రెడ్డి మల్లారెడ్డి, కాసులు, రవి తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నూతన కమిటీ ఎన్నిక

కొనకనమిట్ల: మండలంలోని చినారికట్ల గ్రామంలో గంగా పార్వతీ సమేత చెన్నమల్లేశ్వరస్వామి కోదండ రామాలయం నూతన పాలక మండలిని ఆదివారం ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, పారిశ్రామిక వేత్త ఉడుముల లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీంగా ఎన్నుకునేందుకు తీర్మానించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా గోదా వెలుగొండారెడ్డి, వైస్ చైర్మన్‌గా ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, కోశాధికారిగా ఏలూరి సంజీవరెడ్డితో పాటు మరి కొంతమంది సభ్యులను ఎన్నుకుని ప్రమాణాస్వీకారం చేయించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. తొలుత శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గజ్జలకొండ ఎస్సీ కాలనీలో డీప్ బోర్ ఏర్పాటు

మార్కాపురం: మండలంలోని గజ్జలకొండ ఎస్సీ కాలనీలో తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు ఆదివారం డీప్ బోర్ వేయించారు. మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేస్తున్న డీప్ బోరు శంకుస్థాపనలో జెడ్పీటీసీ సభ్యుడు నారు బాపన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మాలపాటి శ్రీనివాస రెడ్డి, జముల్లమూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోరు వేయించడంలో చొరవ చూపిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు

చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రెడ్డి సంక్షేమ సంఘ నాయకులు

మార్కాపురం టౌన్: మార్కాపురం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గడియారం స్తంభం వద్ద మంచినీటి చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. గత 6 సంవత్సరాలుగా దాతల సహకారంతో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీరామ నవమిని పురస్కరించుకుని భక్తులకు వడపప్పు, పానకాన్ని అందజేశారు. కార్యక్రమంలో కందుల నారాయణరెడ్డి, మాలపాటి వెంకటరెడ్డి, కుందురు రమణారెడ్డి, తిరుమలరెడ్డి రామిరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, గుంటక భాస్కర్‌రెడ్డి, జీసీహెచ్ వెంకటరెడ్డి, భీమవరపు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నూతన కమిటీ ఎన్నిక

కొనకనమిట్ల: మండలంలోని చినారికట్ల గ్రామంలో గంగా పార్వతీ సమేత చెన్నమల్లేశ్వరస్వామి కోదండ రామాలయం నూతన పాలక మండలిని ఆదివారం ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, పారిశ్రామికవేత్త ఉడుముల లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీంగా ఎన్నుకునేందుకు తీర్మానించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా గోదా వెలుగొండారెడ్డి, వైస్ చైర్మన్‌గా ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, కోశాధికారిగా ఏలూరి సంజీవరెడ్డితో పాటు మరికొంతమంది సభ్యులను ఎన్నుకుని ప్రమాణాస్వీకారం చేయించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. తొలుత శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

గొప్ప ఆదర్శాలకు ప్రతీక.. శ్రీరామనవమి

ఒంగోలు టౌన్: సీతారాముల కళ్యాణం కేవలం ఒక వివాహ వేడుక మాత్రమే కాదని, గొప్ప ఆదర్శాలకు ప్రతీకగా నిలుస్తుందని ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. ఆదివారం జిల్లా పోలీసు క్వార్టర్స్‌లోని సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో సతీసమేతంగా పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య సంప్రదాయబద్ధంగా మాంగల్యధారణ, తలంబ్రాల ఘట్టాలను, సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం పరిపూర్ణ మానవ జీవితానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని చెప్పారు. సీతారాముల జీవిత చరిత్ర ప్రజలందరికీ ఆదర్శనీయమని, కరుణ, దయ, నీతి, చిత్తశుద్ధి, ప్రేమ, ధర్మం, సత్యం ఆచరించి మార్గదర్శకంగా నిలవాలని కోరుకున్నారు. శ్రీరామనవమి పండుగను ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఐటీ కోర్ సీఐ సూర్యనారాయణ, టూటౌన్ సీఐ మేడా శ్రీనివాసరావు, తాలూకా సీఐ అజయ్ కుమార్, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు యం.రమణ దీక్షితులు, యం.దక్షిణామూర్తి సీతారామచంద్రస్వామి భక్త జన సేవా సమితి సభ్యులు, పోలీసు సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మార్బుల్, టైల్స్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి



మార్బుల్, టైల్స్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు

మార్కాపురం: మార్బుల్, టైల్స్ వర్కర్స్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని యూనియన్ గౌరవ అధ్యక్షుడు అందె నాసరయ్య కోరారు. ఆదివారం సీపీఐ కార్యాలయంలో మార్బుల్, టైల్స్ కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 40 వేల క్లెయిమ్‌లు పరిష్కరించాలని, భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులకు ప్రసవ సమయంలో రూ.50 వేలు ఇవ్వాలని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డేవిడ్‌రాజు, ప్రధాన కార్యదర్శిగా అనీల్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా ఎస్‌కే వలి, ప్రభు ఎన్నికయ్యారు.

వైభవంగా గంధోత్సవం

సింగరాయకొండ: స్థానిక షిరిడి సాయిమందిర్‌లో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారికి కళ్యాణోత్సవం నిర్వహించి సాయంత్రం గంధోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ రోడ్డు లోని కోదండరామ స్వామి దేవస్థానం నుంచి షిరిడి సాయిమందిర్ వరకు మహిళలచే కోలాటం, ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. తరువాత ఆలయ నిర్వాహకుడు కొల్లూరి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో సాయిబాబాకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కంభంలో పోలీసుల పల్లెనిద్ర


కాలనీవాసులతో మాట్లాడుతున్న సీఐ మల్లికార్జున

కంభం: కంభం పంచాయతీ పరిధిలోని అర్బన్ కాలనీలో ఆదివారం రాత్రి కంభం సీఐ మల్లికార్జున, ఎస్సై నరసింహారావు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. కాలనీ వాసులతో మాట్లాడి అక్కడి పరిస్థితులు తెలుసుకున్నారు. ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు వారానికి ఒక రోజు ఒక గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు. గ్రామాల్లో ప్రజలు గొడవలకు, వివాదాలకు పోకుండా అందరూ కలిసిమెలసి ఉండాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామాలపై ఎప్పుడూ పోలీసుల నిఘా ఉంటుందని చెప్పారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మార్కాపురం డివిజన్
99516 02963 (మార్కాపురం)
99122 25435 (గిద్దలూరు)
Office mail : sakshiongads@gmail.com